


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



బుధవారం 5 ఫిబ్రవరి 2025 4 పేజీలు


### జాతీయ నులిపురుగుల మాత్రల పంపిణీ

# పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**

నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలం దరికీ నులిపురుగుల నివారణ మాత్రను ఫిబ్రవరి 10 న ఆయా పాఠశాలలు, కళాశా లలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించాలని తెలిపారు. జిల్లాలో 15 వ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని, గత జూన్ 2024 మాసంలో 1-19 వయస్సు గల 2,58,599 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రను అందిం చడం జరిగి 102.40 శాతం మందికి అందించామని తెలిపారు. ప్రతీ పాఠ శాల, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలనీ తెలిపారు. భోజ నం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలనితెలిపారు. పిల్లలను రక్త హీనత, బరువు తగ్గుదల,(మిగతా 2లో)



### పోలింగ్ కేంద్రాలను

# సందర్శించిన కలెక్టర్

## - ఎడపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.



**ఎడపల్లి పీ.హెచ్.సీ తనిఖీ**

అంతకుముందు కలెక్టర్ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో (మిగతా 2లో)

### తెలంగాణలోనే మొదటి సారి ప్రయోగం

# ప్రతి పాఠశాలలో ఒక చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠ శాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు పోక్సో చట్టంపై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురి కాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే క్రమంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒకసారి ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపల్ సెలెక్ట్ చేసి వారికి మరియు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ రోల్ పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందు లో భాగంగా మొట్టమొదటగా మంగళవారం రోజు న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డి లో ఉన్న అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యుని సేఫ్ వారి సహకారంతో (మిగతా 2లో)



### క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదాం

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన

## - పాల్గొన్న జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి టౌన్**





ప్రతి ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కామారెడ్డి నందు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఈరోజు క్యాన్సర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని భారత దేశంలో నిర్వహించుకుంటున్నాం అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాము. ప్రజలు ముందస్తుగా గుర్తిస్తే సులభంగా (మిగతా 2లో)

# ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్స్ నిధులు 5 కోట్ల రూ...విడుదల

## - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి నియోజక వర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధి కొరకు ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్స్ లో సిసి రోడ్స్ డ్రెయిన్స్ నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు విడుదల చేయించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపిన డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మరియు వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల మాత్రల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

తదితర వ్యాధుల నుండి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం పై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయక బృందాలను సమీకరించాలని అన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు 14 రౌండ్ల కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 10 న 15 వ రౌండ్ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 17 మిగిలి పోయిన చిన్నారులకు వేయడం జరుగుతుందని తెలిపారు. మాత్ర వేసుకున్న తదుపరి వాంతులు జరిగినచో వెంటనే వారికి వైద్య సేవలు అందించడానికి డాక్టర్ల బృందం, 102, 108, ఆర్బిఎస్కే వాహనాలను సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్య మాట్లాడుతూ, ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నోడల్ అధికారులను గుర్తించామని తెలిపారు. అవసరమైన ఆల్బెండజోల్ మాత్రలను సిద్ధంగా సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. మాత్ర పంపిణీ రోజున ప్రతీ విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిల్లో టాం టాం నిర్వహించుటకు పంచాయతీ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మెప్మ పిడి శ్రీధర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి డిపిఎం రమేష్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## నూతన వంట పాత్రలు అందజేత..

**సూర్య- నవీపేట్:**

మండలంలో గల జన్నేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సబిత సంజీవ్ రావు తన సొంత ఖర్చులతో మంగళవారం విద్యార్థులకు వంట పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సబిత సంజీవ్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని అంశాలలో ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉన్నతంగా చదివి అధిక శాతం ఉత్తీర్ణత సాధించి సమాజంలో మంచి గుర్తింపుతో పాటు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సహాయ, సహకారం ఎప్పటికీ ఇలాగే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సక్కి అశోక్, సొసైటీ డైరెక్టర్ రమణారావు, మాజీ ఉపసర్పంచ్ రాజు,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలి...

**సూర్య- నవీపేట్**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం తాహాసిల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్ మాట్లాడుతూ.. రెండు లక్షలకు పైన ఉన్న రుణాలు కట్టుకోండి రెండు లక్షలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదని. తక్షణమే రెండు లక్షల రుణమాఫీ అందరూ రైతులకు ప్రకటించాలని కోరారు. ప్రకటించిన ఏ పథకాన్ని పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేస్తున్నారని. మండలంలో 70 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ప్రభుత్వంపై రోజురోజుకు నమ్మకం పోతుందని రుణమాఫీ పూర్తి చేసి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సాటాపూర్ సాయిలు, కోస్లి రాజు, హన్మంత్ రావు, అశోక్, వసంతరావు,, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఒకరు మృతి..

**సూర్య- నవీపేట్:**



మండలంలో గల కోస్లి (ఫకీరాబాద్) గ్రామ శివారులోని కాశిరెడ్డి చెరువులో మంగళవారం చేపల వేట వెళ్లిన ఎడ్ల లింగన్న (52) ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకుని మృతి చెందాడని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోస్లి (ఫకీరాబాద్) గ్రామంలో నివాసముండే ఎడ్ల లింగన్న బతుకుతెరువు కోసం కులవృత్తిని నమ్ముకొని చేపల వేట కొనసాగిస్తూ జీవనం సాగిస్తుండేవాడని రోజు మాదిరి మంగళవారం ఉదయం గ్రామంలో గల కాశిరెడ్డి చెరువులో చేపల వేటకు వెళ్లగా చేపల వల కాళ్లకు చుట్టుకోవడంతో ఊపిరాడక నీటిలో మునిగి మృతి చెందాడని మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని బతుకు తెరువు కోసం ఇద్దరు కుమారులు విదేశాలకు వెళ్లారని భార్య ఎడ్ల వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన కు భూమి పూజ

**- విగ్రహ ప్రతిష్టాపన కు 2.50 లక్షల రూపాయలు ప్రకటన**

**ముప్కాల్**



మండలంలోని నల్లూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి వారి విగ్రహం కోరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ మంగళవారం భూమి పూజ చేయటం జరిగింది.దీనికి చందాగా 2.50 లక్షల రూపాయల విలువగల స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటుకు సంతోష్ ముందుకు వచ్చారని హనుమాన్ సేవ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన నాయకుడు సంతోష్ కు ఆటో నల్లూరు గ్రామస్తులు, వి డి సి, హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యు లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జీవన్, ఉప సర్పంచ్ నవీన్, నరసయ్య, గంగ సాయన్న ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చలో హైదరాబాద్ గోడప్రతుల ఆవిష్కరణ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లింగంపేట్ శాఖ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకై లక్ష డప్పులు వేల గొంతులతో ఈనెల 7 న హైదరాబాద్ నిర్వహించే భారీ బహిరంగ సభకు యావత్ మాదిగ జాతి మొత్తం తరలి వచ్చి దండోరా శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజెప్పలన్నారు.ఎల్బీ స్టేడియం నుండి అంబేద్కర్ పెద్ద విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నాయకులు గంగారం,మన్నె బాలయ్య,జిల్లా నాయకులు లెగ్గిల రాజు,భూపతి,సంగమేశ్వర్,రాజు,పోచయ్య, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

**- ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలో గత జనవరి ఒకటి తారీకు నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా అధికారులు ఎంతో శ్రమకుడిచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక రంగాలలో స్థానిక టీజీఎస్ఆర్టిసి డ్రైవర్లతో ఆటో రిక్షా డ్రైవర్లతో హెవీ వెహికల్స్ డ్రైవర్లతో కార్ డ్రైవర్లతో ద్విచక్ర వాహనా దారులతో ఉద్యోగస్తులతో అందరి సమక్షంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రజలలో మార్పు రావాలని ఉన్నతాధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు అయినప్పటికీ ప్రభుత్వం నిర్ణయం మేరకు ఫిబ్రవరి 1 నుండి హెల్ మెంట్ లేని ప్రయాణకులపై చర్యలు తీసుకోవాలని ఉద్దేశంతో రవాణా శాఖ కార్యాలయం ముందు నుండి హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన వారి వాహనాలనుసీజ్ చేసినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికైనా ప్రజల్లో మార్పు రావాలని పెనాల్టీ పడకుండా తాను ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకొని ప్రయాణం చేయాలని ఆయన కోరారు.



## తెలంగాణలోనే మొదటి సారి ప్రయోగం ప్రతి పాఠశాలలో ఒక చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి

**(మొదటి పేజి తరువాయి)**

అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరిగింది. పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరి ంచే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. సీసీటీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఆదేశించారు.ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, విద్యాబోధన ఒకటే కాదని, పిల్లల బాగోగులు చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన వారుతెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనేవి తెలిసి ఉండాలని అన్నారు. పిల్లల పట్ల లైంగిక దాడులు జరుగకుండా ప్రొటెక్షన్ అధికారి పర్యవేక్షిం చాలని తెలిపారు. అనంతరం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి. డబ్ల్యూ.సి. మెంబర్ స్వర్ణ లత, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదాం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన

**(మొదటి పేజి తరువాయి)**

ఎదుర్కోవచ్చని ఆయన అన్నారు. అందరూ ముందుగానే క్యాన్సర్ సంబంధిత లక్షణాలను గుర్తించడం , పరీక్షలు చేయించడం, ఆహార పదార్థాలు మరియు రోజు వ్యాయామం చేయడం , క్యాన్సర్ కారకాలైన పొగాకుకి దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. క్యాన్సర్ వచ్చిన తర్వాత కూడా సత్వరంగా చికిత్స తీసుకోవడం వల్ల క్యాన్సర్ నుంచి విముక్తి పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఫరీదా, కామారెడ్డి %ణవీనూ% డాక్టర్ చంద్రశేఖర్ , డిస్ట్రిక్ట్ %చీజణ% ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిరీష ,పాలేటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గణశ్యామ్ మరియు నర్సింగ్ ఆఫీసర్స్ మరియ హాస్పటల్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**(మొదటి పేజి తరువాయి)**

పరిశీలించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏ.ఎన్.సీ పరీక్షలు చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

## కళ్యాణ లక్ష్మి డబ్బులను కాజేసిన మాజీ అధికారులు..

**సూర్య బీర్కూరు**

కళ్యాణ లక్ష్మి డబ్బులను కాజేసిన సంఘటన బీర్కూర్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గతంలో తాహసిల్దార్ కార్యాలయంలో పనిచేసినటువంటి అధికారులు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టినటువంటి కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ డబ్బులను కొందరి అధికారులు బాధితులకు తప్పుదోవ పట్టించి డబ్బులు కాజేశారని బాధితుడు పేర్కొన్నారు. వీరాపూర్ గ్రామానికి చెందిన సాంబయ్య కూతురు డిసెంబర్ నెలలో పెళ్లి జరగడంతో కళ్యాణ లక్ష్మి దరఖాస్తు చేసుకుందామని వెళ్లడంతో అప్పటికే సాంబయ్య భార్య పేరు మీద మంజూరు అయినట్లు ఉండటంతో తాహసిల్దార్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గతంలో వీఆర్ఏ గా చేసినటువంటి వ్యక్తి తప్పుడు పత్రాలు సృష్టించి 2019లో డబ్బులు స్వాహా చేసినట్లు గుర్తించాడు. అతనితోపాటు ఇంకెవరైనా అధికారులు హస్తం ఉందేమోనని బాధితుడు గోడు వెళ్లబోసుకున్నడు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ప్రస్తుత తహసిల్దార్ లతా కి వినతి పత్రం సమర్పించాడు. పై అధికారులకు తెలియజేసి బాధితుడికి న్యాయం చేసే విధంగా గతంలో పనిచేస్తున్నటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**


ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డిలో మంగళవారం నాడు క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా జరుపుకుంటారు.దీనిలో భాగంగా విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ,ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కామారెడ్డి సంయుక్తంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ బయటి ఆహార పదార్థాలను తీసుకోకుండా




ఇంట్లో తయారుచేసిన పరిశుభ్రమైన ఆహారాన్ని భుజించాలని తెలిపారు. డాక్టర్ రాధా రమణ, ప్రెసిడెంట్ ఆఫ్ ఐఎంఏ మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో క్రమశిక్షణ ప్రముఖ పాత్ర వహిస్తుందని, ఆరోగ్యమే మహాభాగ్యం అని వివారించారు.డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ విద్యార్థి దశలో సరైన ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ క్యాన్సర్ నిర్మూలన సామాజిక బాధ్యత అని తెలిపారు. చివరిగా డాక్టర్ స్నేహసాగర్ అంకాల జిస్ట్ కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ విద్యార్థులకు క్యాన్సర్ నివారణ పట్ల అవగాహన కల్పిస్తూ, స్మోకింగ్, ఆల్కహాల్, డ్రగ్స్ మూడింటినకి దూరంగా ఉండాలని, యువత ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ, అమ్మాయిలు తగిన సమయంలో వ్యాక్సిన్ తీసుకోవాలని పరీక్షలు చేయించుకోవాలని, తొలి దశలో క్యాన్సర్ని గుర్తించగలిగితే పూర్తిగా నివారించవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిష్టయ్య, డాక్టర్ కృప, విమెన ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్, బి శ్రీవల్లి అధ్యాపకులు డాక్టర్ దినకర్, డాక్టర్ జి. శ్రీనివా సరావు, మానస, ఖాదర్ ఉన్నిసా, రాజశ్రీ, ఫర్వీన్ ఫాతిమా, శారద,స్వాతి శ్రీలత మొదలైన వారు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీకి సై అంటున్న యువతరం

**సూర్య బీర్కూరు**



మండల కేంద్రంలో రాబోవు ఎన్నికలకు పలువురు యువత ఎన్నికలలో నిలబడే విధంగా సిద్ధమవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ మరియు మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలలో యువత రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తుంది. మొదటి మెట్టుగా భావించే ఈ స్థానిక సంస్థలు వల్ల రాజకీయ భవిష్యత్తుకు గట్టి పునాది వేసుకోవడానికి తోడ్పడతాయని అందుకే యువతరం నాయకులు.ఈ స్థానిక సంస్థల ఎలక్షన్లలో నిలబడేందుకు మోగ్గ చూపుతున్నారు. బీర్కూరు మండల కేంద్రంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలో కనీసం సగం గ్రామపంచాయతీలో యువత నిలబడడానికి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలిసింది. కొంతమంది యువ నాయకులు ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యేను కలిసి రిజర్వేషన్లు కలిసి వస్తే ముందు వరసలో మాకు అవకాశం ఇవ్వాలని వారు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ఉన్నటువంటి సీనియర్ రాజకీయ నాయకులను మచ్చిక చేసుకుని వారికి తోడ్పాటు అందించే విధంగా సహకరించాలని కోరుతున్నారు. ఒకవేళ పార్టీ నుండి టికెట్ రాకపోతే ఇండిపెండెంట్గా అయిన పోటీ చేయడానికి సిద్ధపడుతున్నారు.ఏది ఏమైనాప్పటికీ రాబోవు భవిష్యత్తు ఎన్నికలలో చదువుకున్న యువతరం ముందుకు వస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని రాబోవు యువతరానికి ఆదర్శవంతంగా ఉంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మధ్యాహ్న భోజన పథకం సామాజిక తనిఖీ

**సూర్య-నవీపేట్**



మండలంలో గల యంచ, మద్దేపల్లి తండా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానమంత్రి పోషణ అభియాన్ పథకం ద్వారా అమలైతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం సామాజిక తనిఖీ ప్రత్యేక బృందం పరిశీలించి, భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యా యులతో సమావేశపై ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ పథకం ఏ విధంగా అమలైతుందని అడిగి తెలుసుకుని. ఏ విధంగా అమలు చేయాలనే దానిపై విధివిధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగేష్, మోహన్ రావు, సుమలత, ఎంఈఓ అశోక్, ప్రధానోపాధ్యాయులు అరుణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇంచార్జి ఎంపీడీవోగా లక్ష్మారెడ్డి బాధ్యతలు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల పరిషత్ ఇంచార్జి ఎంపీడీవోగా లక్ష్మారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఎంపీడీవోగా పని చేసిన శిక్షణ కలెక్టర్ సంకేత్ కుమార్ రెండు నెలల ఇంచార్జి ఎంపీడీవో పాలన ముగియడంతో కార్యాలయ సూపరిండెంట్గా పని చేస్తున్న లక్ష్మారెడ్డికీ పూర్తి స్థాయి ఇంచార్జి ఎంపీడీవోగా నియమిస్తూ జడ్పీ సీఈవో సాయన్న నుంచి ఉత్తర్వులు వచ్చాయి.ఆయన ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మండల కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తేన్న, ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారితోషికం చెల్లించాలని వినతి పత్రం

**సూర్య-నవీపేట్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన సర్వే చేసిన ఉపాధ్యాయులకు పారితోషకం చెల్లించాలని మంగళవారం మండల ప్రజా పరిషత్ అధికారి నాగనాథ్కు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2024లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వేను పూర్తి చేశామని మాకు చెల్లించాల్సిన పారితోషకం వెంటనే తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు అస్లాం, రాజు, అశోక్, విజయ్, సురేష్, పంచాయతీ కార్యదర్శి నవ్య శ్రీ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు.మండలంలోని మాణిక్ భండారు, ముత్యంపల్లి గ్రామలలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.లబ్ధిదారులు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, నాయకులు జైల్ సింగ్, సికిందర్ భాషా, శ్రీనివాస్ గౌడ్, అమ్రత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం దేవి, జగదాంబ అమ్మవారికి ప్రత్యేక అభిషేకలు, యాగాలు, కుంకుమర్చన పూజలు

**సూర్య కమ్మర్‌పల్లి**



కమ్మర్ పల్లి మండలం హాసకొ త్తూర్ గ్రామంలో మంగళవారం రోజున రథసప్తమి పర్వదినమున శ్రీ శుక్రవారం దేవి, జగదాంబ దేవాలయం వద్ద అమ్మవారికి ప్రత్యక పాల అభిషేకలు, సూర్య ఆరాధన, మహాలక్ష్మి యాగము, కుంకుమ ర్చనలు ప్రేత్యక పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమన్ని విజవంతం చేయడం జరిగింది.అనంతరం భక్తులకు అన్నాదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దర్పల్లి సతీష్, సెక్రటరీ గడ్డం వినోద్, డిష్ రాజు, దేవేందర్, మేకల క్రాంతి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## విద్యార్థులకు లెప్రసీ అవరనెస్ క్యాంపెయిన్

**సూర్య - మోపాల్**

నిజామాబాదు జిల్లా మోపాల్ మండలంలోని కంజర శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల మహాత్మా జ్యోతి బాపూలే బాలుర పాఠశాల. కే జీ బీ విలోని విద్యార్థులకు లెప్రసీ పై స్పర్శ లెప్రసీ అవరనెస్ క్యాంపేయన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పీ ఎం వో శ్రీనివాస్, డాక్టర్ఈ సంతోష్, విద్యార్థులకు లెప్రసీ వ్యాధిపై వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథనోపాధ్యాయులు, ఏ ఎన్ ఎంలు వనజ, పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరసరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలి

**- డిఆర్డి ఓ పీడి సురేందర్**

**సూర్య,లింగంపేట్**



నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలని డిఆర్డిఓ పిడి సురేందర్ అన్నారు. మంగళవారం లింగంపేట్ మండలంలోని మోతే గ్రామాన్ని ఆయన సందర్శించారు.గ్రామంలోని కంపోస్ట్ షెడ్, క్రిమిటోరియం, నర్సరీలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున గ్రామంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు పడాలని కార్యదర్శికి సూచించారు. నర్సరీలో పెట్టి ప్రతి మొక్కకు నీళ్లు పట్టాలని పేర్కొన్నారు.వీరి వెంట ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సరిచంద్, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అబాకాస్ గణిత పరీక్షల్లో జంగంపల్లి విద్యార్థి ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి ప్రజ్ఞ విద్యాలయానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థి అక్షయ్ కుమార్ విశ్వం ఎడ్యుకేట్ వారు హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 14 అబాకాస్ గణిత పోటీలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింలు, కరస్పాండెంట్ భాస్కర్లు మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి అక్షయ్ కుమార్ రాష్ట్రస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి అక్షయ్ కుమార్ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## వైభవంగా రథ సప్తమి వేడుకలు

**సూర్య-మోపాల్**





రథ సప్తమి వేడుకలను మంగళవారం వైభావంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని నీలకంటేశ్వరాలయం కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తులతో బారులు తీరారు. పండితులు స్వామి వారికి అభిషేకలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే సాయంత్రం నిర్వహిం చనున్న రథ యాత్ర కోసం అలంకరణ చేశారు. భక్తులు ఇంటి ముందు రథం ముగ్గులు వేసుకున్నారు.

## దేశరక్షణలో యువత ముందుండాలి

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని పాన్గల్లి యువకుల ఆధ్వర్యంలో కాషాయ ధ్వజం వద్ద తానాజీ మాన్సురే యొక్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పసుపులేటి గోపి కిషన్ హాజరై పూజా కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.యువత ఇలాంటి మహానుభావులని ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో ధర్మ రక్షణలో ముందుండాలని, చత్రపతి శివాజీ సైన్యంలో ముఖ్యుడ్కెన తానాజీ దేశం కోసం హిందూ ధర్మం కోసం ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు. అలాంటి మహానుభావుడి యొక్క జన్మదిన వేడుకలు పాన్ గల్లి యువకులు జరపడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇలాంటి మహానుభావులను స్మరించుకోవడం మన కర్తవ్యం అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పాన్గల్లి యువకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భీములు, రాజు, శ్రీను, సన్నీ, చిన్న, రాజు, శివ, చింటూ, ఈశ్వర్, చింటూ, శివ, సన్నీ, నారాయణ, గంగాధర్, నవీన్, సునీల్, రాజు పాన్గల్లి వాసులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య-బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి పెద్ద చెరువులో దోమకొండ మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన ఉప్పు భూపతి (50) అనే వ్యక్తి పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా మృతుడు గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి పనులు చేయకుండా తాగుడుకు బానిసగా మారి సోమవారం ఇంట్లో గొడవపడి తన అత్తగారైన మండలంలోని జంగంపల్లి గ్రామ పెద్ద చెరువులో పడి మృతి చెందాడు. ఈ మేరకు మృతుని అన్న యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పైఅవగాహన

**సూర్య కామారెడ్డి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డి లో కెరీర్ గైడెన్స్ మరియు కాంపిటేటివ్ కోచింగ్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్య మరియు వృత్తిపరమైన ఎంపికలను తీసుకోవడంలో మరియు అమలు చేయడంలో సహాయపడటానికి రూపొందించబడిన సమగ్రమైన కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని,చివరి సంవత్సరం చదువుతున్న




డిగ్రీ విద్యార్థులు ఉద్యోగ, ఉపాధికి కావలసిన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని తధానుగుణంగా కష్టపడి పనిచేసే వాటిని చేరుకోవాలని సాధారణ వ్యక్తులు అసాధారణ ప్రతిభ పాటవాలు కనబరిచారని పుట్టుక సాధారణమే అయిన లక్ష్యం ఉన్నతంగా ఉండాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ మరియు కాంపిటీటివ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజ్ గంభీర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ ఎంపికలను గుర్తించటానికి అవసరమైన జ్ఞానం, సమాచారం, నైపుణ్యాలు మరియు అనుభవాన్ని పొందటంలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఏ.సుధాకర్, హిందీ అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు, హజారుద్దీన్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న సొసైటీ చైర్మన్ , వైస్ చైర్మన్ లు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సొసైటీ సెక్రటరీ విశ్వనాథం మనవడి మొదటి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించార ు.. ఈ వేడుకలో ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారయణ,పాల్గొని చిన్నారులకు ఆశిస్సులు అందించారు అనంతరం సొసైటీ సెక్రెట్టి విశ్వనాథం కు శు భాకాంక్షలు తెలియజేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్స్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, బాలరాజు, లక్ష్మణ్, పౌలు, కోర్న (దాబా) నారాయణ, వాహిద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కామారెడ్డి షేర్ శంకర్ తండాలో అటవీ భూవివాదం

**రాజంపేట సూర్య**



రాజంపేట మండలం షేర్ శంకర్ తండా, జోగురాంబ తండా శివారులో అటవీ భూమి వివాదం నెలకొంది. తండావాసులు అటవీ భూమిని కబ్జా చేస్తున్నారన్న సమాచారంతో మంగళవారం పోలీసుల సాయంతో సుమారు 100 మంది ఫారెస్ట్? సిబ్బంది అక్కడికి వెళ్లారు. అటవీ భూమి చుట్టూ కందకం తవ్వడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో తండావాసులు, అటవీశాఖ అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే గత ప్రభుత్వాలు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూముల్లోనే తాము పంటలు వేసుకుని కబ్జాలో ఉన్నామని తండా వాసులు చెబుతున్నారు. స్థానిక సెక్షన్ ఆఫీసర్ బాబా తమను డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోవడంతోనే ట్రెంచ్ కొడుతున్నారని ఆరోపించారు. తమపై అటవీశాఖ అధికారులు కేసులు కూడా పెట్టారన ్నారు. ఈ విషయమై ఎఫ్?డీవో రామకృష్ణను వివరణ కోరగా తాము పట్టాలు ఇచ్చిన భూముల జోలికి వెళ్లడం లేదన్నారు. సుమారు 60 నుంచి 70 ఎకరాల అటవీ భూమి పలు దఫాలుగా కబ్జా చేయడానికి చెట్లు కొడుతున్నారన్న సమాచారంతో గ్రామానికి వెళ్లామన్నారు. కంపార్ట్?మెంట్? 677 పరిధిలో ఒక్క ఎకరం కూడా పట్టా ఇవ్వలేదన్నారు. అటవీ భూమిని కాపాడాలనే ట్రెంచ్ కొడుతున్నామని స్పష్టం చేశారు. పంట వేసిన భూమి జోలికి వెళ్లడం లేదని, పంట కోత అనంతరం అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. వారం క్రితం తమ సిబ్బంది ఇక్కడికి వస్తే దాడికి పాల్పడ్డారని చెప్పారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేశామన్నారు.

## రేణుకాదేవి ఉత్సవాలలో పాల్గొన్న నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ ంలో కొనసాగుతున్న రేణుకా దేవి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం గ్రామ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. గ్రామంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వంగేటి చిన్న నరసారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజయ్య, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా విపుల్ జైన్‌లి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణానికి చెందిన విపుల్ జైన్ కి నిన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విడుదల చేసిన స్టేట్ కౌన్సిల్ సభ్యుల జాబితాలో చోటు దక్కించు కున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విపుల్ జైన్ గతంలో బీజేపీ కామారెడ్డి పట్టణ ప్రధాన కార్యద ర్శిగా, పట్టణ అధ్యక్షుడు గా, జిల్లా ఉపాధ్యక్షుడిగా భాద్యతలు నిర్వహించారు. తనపై నమ్మకంతో స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి సహకరించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ విస్తరణకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

## ట్రాక్టర్ బోల్తా..8 మందికి గాయాలు

**సూర్య- బిక్కనూర్**



అంత్యక్రియలకు కట్టెలు తీసుకువస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఏడుగురికి గాయాలైన ఘటన మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని కాచపూర్ గ్రామానికి చెందిన చింతల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాగా అతని అంతక్రియలు నిర్వహించేందుకు పెద్దమల్లరెడ్డి శివారులో ఉన్న కట్టెల మిల్లుకు వెళ్లి కట్టెలు తీసుకు వస్తుండగా ప్రమాదవశాత్తు డ్రైవర్ మోతే శేఖర్ రెడ్డి అకస్మాత్తుగా బ్రేకు వేయడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ పైన ఉన్న ఏడుగురు తో పాటు డ్రైవర్ కు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సింగిల్ విండోస్ సొసైటీ చైర్మన్ బాలగౌని రాజా గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## పోస్టుమెట్రీక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్ టార్గెట్ సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి**



జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన అన్ని ప్రభుత్వ %ఒ% ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్స్ తో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ గురించి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. జిల్లాకలెక్టర్ కామారెడ్డి జిల్లాలోనికళాశాల ప్రిన్సిపల్స్ ను 2024-25 సంవత్సరమునకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్ లో ఇచ్చిన టార్గెట్ ను వారం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా 2019-20 నుండి 2023-24 వరకు పెండింగ్ లో ఉన్న అప్లికేషన్స్ క్లియర్ చేసి వాటి యొక్క హార్డ్ కాపీస్ ను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కామారెడ్డి వారి కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రజిత -జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, విజయ్ కుమార్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,షేక్ సలాం ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మరియు జిల్లా లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపల్స్ తదితరులు హాజరైనారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన మున్సిపల్ కార్మిక నాయకులు,సి ఐ టీ యు నాయకులు.....

**సూర్య కామారెడ్డి**



నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కామరెడ్డి మున్సిపల్ కు కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ యూనియన్ నాయకులు కలిశారు అనంతరం సిఐటియు నాయకత్వం మంగళవారం రోజున కామరెడ్డి మున్సిపల్ కు కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని మరియు మేనేజర్ రమేష్ ని పూల మొక్క ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం చెప్పిన తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా సిఐటియు కామారెడ్డి జిల్లా మున్సిపల్ యూనియన్ లీడర్స్ కమిషనర్ కి నాలుగు నెలల ఈపీఎఫ్ ఈఎస్ఐ తో పాటు ప్రతినెల 5వ తారీఖున జీతాలు అందే విధంగా చూడాలని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే రాజనర్సు ఎండి మహబూబ్ అలీ జిల్లా కార్యదర్శి ఉపాధ్యక్షులుదీపక్ -ప్రభాకర్,కాట్రియాల ప్రభు, దీవెన,శివరాజవ్వ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ అధ్యక్షుడిని సన్మానించిన జంగంపల్లి బిజెపి నాయకులు

**సూర్య- బిక్కనూర్**




జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన నీలం చిన్న రాజులును మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామ బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో బిజెపిని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్, నరేందర్, రాకేష్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, మోహన్ రెడ్డి నాయకులున్నారు.

## వచ్చే రబీ సీజన్లో ధాన్యం సేకరణ పై రైతుల చెల్లింపులు,

# సి ఎం ఆర్ సేకరణ పై జిల్లా కలెక్టర్ సమీక్షా

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం కలెక్టరేట్ కార్యలయం లో ఖరీఫ్ 2024-25 ధాన్యం సేకరణ, రైతుల చెల్లింపులు సిఎంఆర్ సేకరణ మరియు వచ్చే రబీ 2024-25 వరి ధాన్యం సేకరణ ఏర్పాట్ల పై మంగళవారం రోజునసంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్ కు సమబందించిన ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్నీ కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. 424 కేంద్రాల ద్వారా 4.31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణతో జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆయా కేంద్రాల ద్వారా 87 వేల మంది రైతుల నుండి 4.31 మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేశారు. దీంట్లో 1,00,663 మెట్రిక్ టన్నులు సన్న రకం



ఉండగా 3,30,885 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వడ్లున్నాయి. వాటి విలువ రూ.1,013 కోట్ల చెల్లింపు లు పూర్తయ్యాయి. సన్న రకాలకు సంబంధిచి రూ.50.33 కోట్లను బోనస్ గా రైతులకు ఇవ్వాల్సి ఉండగా పూర్తిగా రైతు ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు.సిఎంఆర్ సేకరణలో ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబందించి 2.99 వేల 532 టన్నుల బియ్యాన్ని సేకరించి 100% పూర్తి చేసినారు. అదే విధంగా రబీ 2023-24 సీజన్ లో 1,05,125 టన్నులు డెలివరీ చేసి 49% పూర్తి చేసినారు. మిగిలిన 1,11,404 టన్నుల సిఎంఆర్ ను కూడా గడువు లోగా 100% పూర్తి చేయుటకు ప్రణాళిక రూపొందించి ప్రతి రోజు మిల్లులను తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు సిఎంఆర్ పూర్తి చేయాలని అన్నారు. గడువు లోగా సిఎంఆర్ ను పూర్తి చేయని మరియు ఉదాసీనత ప్రదర్శించే మిల్లు ల పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా వచ్చే రబీ 2024-25 వరి ధాన్యం సేకరణ కొరకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. . ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వి.విక్టర్ , పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జి.రాజేంధర్, డి.ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, డి.సి.ఓ రామ్మోహన్ సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.